ఐక్య పోరాటంతోనే పీడిత వర్గాల అభివృద్ధి



2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 19 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08



## పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటు

### కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ రూపేష్

సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 18 (నినాదం న్యూస్): పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటుచేసి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించినట్లు సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాల పరీక్షా కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి భద్రత ఏర్పాట్లను, పరీక్షా రాయడానికి వచ్చిన విధ్యార్థులకు ఉండవలసిన తాగునీటి సదుపాయం, అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విధ్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి కావలసిన అన్నిరకాల ఏర్పాట్లను చేయడం జరిగిందని వివరించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ రూపేష్ వివరించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగింది అన్నారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ ఎవ్వరికి కూడా పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావడానికి అనుమతించబడవని తెలిపారు. పరీక్షా కేంద్ర వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట రోడ్డు రావాణ శాఖ ఆద్వర్యంలో 10వ తరగతి పరీక్ష రాయడానికి వస్తున్న విధ్యార్థిని, విధ్యార్థులకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు చేయని మిల్లులపై చర్యలు

### జెసి జె శ్రీనివాస్



మిర్యాలగూడ మార్చి 18 (నినాదం న్యూస్): ప్రస్తుత సీజన్లో రైతులు విక్రయానికి తరలించిన దాన్యం కొనుగోలు చేయని మిల్లులపై కఠిన చర్యలు చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ హెచ్చరించారు. దాన్ని కొనుగోళ్ల విషయంలో స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణ రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడలో పరిధిలో 87 మిల్లులకు గాను 65 మిల్లులు మాత్రమే ధాన్యము కొనుగోలు చేస్తున్నాయని,రైతుల నుండి వచ్చిన ధాన్యము కొనుగోలు మొదలు పెట్టని మిల్లులు వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని లేని పక్షాన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. డీఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ధాన్యం తీసుకువచ్చిన ట్రాక్టర్ వచ్చినట్టుగానే శాంపిల్ వెరిఫై చేసి వెంటనే పంపించాలని రైతుల ధాన్యానికి సరి అయిన ధర ని అందించాలని ఆదేశించారు రైస్ మిల్లులో పనిచేసే వారు మిల్లర్లు రైతులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సరియైన సమాధానం చెప్పాలని సూచించారు.శాంపిల్ వెరిఫై చేసే వారు తాలు, తేమ ఉన్నదని రకరకాల సాకులు చెబుతూ ధాన్యం రేటు ని తగ్గించవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు,సివిల్ సప్లై జిల్లామేనేజర్ నాగేశ్వరరావు మిర్యాలగూడ, వేముల పల్లి, త్రిపురారం తహసిల్దార్లు, జేడీ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఆఫీసర్ సివిల్ సప్లై డిటి సిఎస్ షేక్ జావిద్, సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరు శ్రీనివాసు, జనరల్ సెక్రెటరీ బాబి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ తోబాటు పలువురు మిల్లర్లు పాల్గొన్నారు.

**ప్రత్యేక బృందం ఏర్పాటు..**

రైతులకు ఇబ్బంది కలగకుండా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై, అగ్రికల్చర్, మార్కెటింగ్ శాఖ, మిల్లర్స్ అసోసియేషన్ అన్ని శాఖల సమన్వయంతో ఒక బృందం ను ఏర్పాటు చేశామని తరలించిన ధాన్యం కొనుగోళ్లను వారు పరిశీలిస్తారని అధికారులు చెప్పారు.

## మార్కెట్ కమిటీ పదవి ఎవరిని వరించేనో ?

ఆసక్తికరంగా మారిన ఎంఎంసి నియామక పదవులు

పోటాపోటీగా ఎమ్మెల్యేకు ధరఖాస్తులు

చైర్మన్ పదవి తమదంటే తమదేనంటు ధీమాతో ఆశావాహులు

2లో







## ఐక్య పోరాటంతోనే పీడిత వర్గాల అభివృద్ధి

### ● అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి మార్చి 18 (నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి సిద్ధమైనట్లు తెలుపుతూ తరతరాలుగా నిలిచివేతకు గురైన పీడిత బలహీన వర్గాల ప్రజలు చైతన్యం చేస్తూ ఐక్య పోరాటంతోనే ఈ వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ అన్నారు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ అందులో భాగంగా భీమదేవరపల్లి మండల ఆధ్వర్యంలో కన్వీనర్లు బోల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్ వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ ఈరోజు ఎర్రబెల్లి గ్రామంలో కో కన్వీనర్ కొమ్ముల రవీందర్ అధ్వర్యంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ వేయడం జరిగింది. ఎర్రబెల్లి అధ్యక్షులు ఎల కిరణ్, ఉపాధ్యక్షులు సింగారపు రాజు, ప్రధాన కార్యదర్శి ఎల సతీష్ , ప్రచార కార్యదర్శి కోయ్యడ రాకేష్, కోశాధికారి గంగారపు రఘు,కార్యదర్శి కొంకటి ప్రశాంత్,సహాయ కార్యదర్శి కొట్టె వేణు,గౌరవ సలహాదారుడు తాండ్ర రాజ కొమురయ్య ,గంగారపు రాజు, తాల్లపల్లి శంకరయ్య, ఎల దుర్గయ్య,తాండ్ర అశోక్,కార్యవర్గ సభ్యులు పొన్నాల విక్రమ్,కొట్టె వెంకటేష్,కోంకటి వంశీ, ఎల ప్రవీణ్ గంగారాపు నవీన్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం భారతదేశ ప్రజలే నా పిల్లలుగా భావించి భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈరోజు మనం సమాజంలో ఈ స్థితిలో ఉన్నామంటే అంబేద్కర్ గారు పెట్టిన భిక్షే అని వివరించారు అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పురుషునికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,తాడురి చిరంజీవి,వేముల జగదీష్ ,సుంచు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏబీసీడబ్ల్యూఓ కృష్ణవేణిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



**మిర్యాలగూడ మార్చి 18(నినాదం న్యూస్):** బిసి సంక్షేమ శాఖలో అవినీతికి పాల్పడిన ఎబిసిడబ్ల్యూఓ కృష్ణవేణిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బిసి సంక్షేమ హాస్టల్ ఎదురుగా ధర్నా జరిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్లు విషయంలో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నల్లగోండ జిల్లాలో బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల సమస్య విపరీతంగా వుందని హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య వున్నా దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్ లో ఏబీసీడబ్ల్యూఓను జిల్లా కలెక్టర్ ఆదేశాలు బిసి సంక్షేమ హాస్టల్ రాష్ట్ర కార్యాలయం స్పందించి నల్గొండ జిల్లా ఏబీసిడబ్ల్యూఓ కృష్ణ వేణి ,వేణు సేక్షన్ ఆఫీసర్ ఇద్దరు కలిసి లక్షల రూపాయల స్కాం చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జరిగిన అవీనితి అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చేతులు మారినా డబ్బులు ప్రభుత్వానికి రికవరీ చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్ర సైదానాయక్, నాయకులు రమేష్, ప్రసన్న, రవి, అశోక్, వీరన్న, కవిత, కళ్యాణి, భూమిక, ప్రసన్న, నాగపుష్ప, శానియా, అనిత పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ పదవి ఎవరిని వరించేనో ?

**మంచిర్యాల ప్రతినిధి మార్చి18(నినాదం న్యూస్):** బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ పదవుల కోసం ఆశావాహులు ఎవరికి వారే తమ ప్రయత్నాలు ముమ్మరంగానే కొనసాగిస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తమదంటె తమదేనంటు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తు పావులు కదుపుతున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సుమారు 5గురు,15మందికి పైగా డైరెక్టర్ పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తమ ప్రయత్నాలు గట్టిగానే కొనసాగిస్తున్నారు. అయితే ఎఎంసి చైర్మన్ పదవిని ప్రభుత్వం ఈసారి ఎస్సి మహిళలకు రిజర్వ్ చేసింది. దీంతో నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి ఎస్సి వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తమ సతీమణు లకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ మేరకు ఆశావాహులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎవరికి వారే తమ ధరఖాస్తులు అందజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలనే మార్కెట్ కమిటీ పాలక మండలాలను పూర్తిస్థాయిలో రద్దు చేసింది. దీంతో ఎఎంసి పదవుల కోసం ఎవరికి వారే తమ తమ ప్రయత్నాలు కొంచెం గట్టిగానే ప్రారంభించారు. దీంతో ఆశావాహుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన ద్వితీయశ్రేణి ఎస్సి వర్గాల నాయకుల పేర్లే ఎక్కువ శాతం ఎఎంసి పదవుల కోసం ప్రధానంగా వినిపిస్తున్నాయి.

రొడ్డ తులసిదాస్ఏశ్యాం కౌన్సిలర్ గా ప్రజలకు సేవలందించిన రాజకీయ అనుభవంతో తన సతీమణి రొడ్డ శారద ని సైతం కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిపించి ప్రజలకు సేవలు అందించిన అనుభవంతో ఎఎంసి చైర్మన్ పదవి రేసులో ఉన్నారు. గత10సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అవమానాలకు గురై,ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎమ్మెల్యే రేసులో ఉన్నప్పటికీ అధిష్టానం పిలుపుమేరకు గడ్డం వినోద్ గెలుపుకు కృతనిచ్ఛియంతో పనిచేసి పార్టీ సిద్దాంతలకు కట్టుబడి ఉన్నామని అదే అనుభవంతో తమకు ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వడంతో న్యాయం చేసిన వారవుతారని ఎమ్మెల్యే కు దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన బిటెక్ విద్యార్థి జమ్మికుంట విజయ్ కుమార్ గత15సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని సేవలందిస్తున్నాడు. పార్టీ ఆదేశాల మేరకు గత మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో కౌన్సిలర్ గా ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీని విడకుండా సేవలందిస్తున్నారు. గత 70సంవత్సరాలుగా పార్టీతో ఎంతో అనుభవం ఉన్న జమ్మికుంట కొమరయ్య ఆ కాలంలోనే డిసిసి ఉపాధ్యక్షుడిగా పనిచేస్తు ఆదిలాబాద్ లో జరగనున్న జిల్లాస్థాయి సమావేశానికి వెలుతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తండ్రి నాగేశ్వరరావు సైతం 40సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీకి తన విశిష్ట సేవలు అందించారు. తమకు నియోజకవర్గంలోని స్థానిక కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తలందరి మద్దతు సంపూర్ణంగా ఉందని,అందుకే ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి,గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపు కోసం అహర్నిశలు తనతో పాటు ఎంతో శ్రమించిన తన భార్య జమ్మికుంట పల్లవి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యే కు దరఖాస్తు అందజేసి ఉన్నారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తు ఎంపిటిసి గా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుని గా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తు పార్టీ గెలుపుకు సేవలందించిన బెల్లంపల్లి మండలానికి చెందిన ముడి మడుగుల మహేందర్ సతీమణి సుష్మశ్రీ సైతం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం తన పావులు కదుపుతున్నారు. విరికి స్థానిక కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల అండదండలతో పాటు రాష్ట్రంలోని ముఖ్య రాష్ట్రస్థాయి అధికారి సైతం మద్దతు తెలుపుతున్నారని బహిరంగ రహస్యం.

నెన్నెల మండలంలోని మన్నెగూడ గ్రామపంచాయతీ నుండి గోమాస లింగయ్య కూతురు గోలేటి సంధ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు బెల్లంపల్లి ఎమ్మెల్యే కు స్వయంగా తనే ధరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం వెనుకబడ్డ మండలం అని అందులో మారుమూల ప్రాంతమైన మన్నెగూడెం గ్రామపంచాయతీ నుండి చైర్మన్ కొరకు ముందుకు వచ్చినట్లు ఆమె ప్రకటించారు. మండలంలోని సీనియర్ నాయకులు,కార్యకర్తలు తనకు ప్రోత్సాహం అందిస్తున్నారని ఆమె బహిరంగంగానే తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా ఎంతో అనుభవం ఉన్న రామగిరి శ్రీనివాస్ సతీమణి కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో రామగిరి లావణ్య సైతం ఇప్పటికే తన ధరఖాస్తును ఎమ్మెల్యే కు స్వయంగా వెళ్లి అందజేశారు. కాగా గ్రామస్థాయి పార్టీ శ్రేణులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులపై పూర్తి భరోసాతో ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో 7మండలాలు ఉండగా ప్రతీ మండలానికి ఒక్కరకి చొప్పున ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే పైనే ఆధారపడి ఉన్నందున నియోజకవర్గ పరిధిలో ఇతర ముఖ్య పదవులు ఏమి లేకపోవడంతో అందరి దృష్టి మార్కెట్ కమిటీ పైనే కేంద్రీకృతమై ఉంది. ఈ క్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ పదవులకు ఎవరిని ప్రతిపాదిస్తారనే చర్చ నియోజకవర్గంలో తీవ్ర ఉత్కంఠగా మారింది.

## జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**చౌటుప్పల్ మార్చి 18(నినాదం న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ రెవెన్యూ సర్వేనెంబర్ 106 మరియు 273లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ రెండు నెంబర్లలో ఉన్నటువంటి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ధరణి వచ్చినప్పటి నుంచి ఈ రెండు సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలో ఉండటం అదేవిధంగా జిల్లా సరిహద్దు సమస్య ఫారెస్ట్ సరిహద్దు సమస్యల వల్ల పట్టా కలిగినటువంటి రైతులు చాలా ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది పట్టా కలిగి ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు కంచె ఫెన్సింగ్ వేయడం గోతులు తీయడం లాంటివి చేస్తున్నారని రైతులని వాళ్ళ భూమిలోనికి రానివ్వడం లేదని అదేవిధంగా 273 సర్వే నెంబర్ కు సంబంధించి ధరణి పాస్ పుస్తకాలు ఇంతవరకు రాలేదని చాలామంది రైతులు బ్యాంకు రుణాల కోసం అవసరాల కోసం అమ్ముకోవడానికి కూడా చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తక్షణమే రెవెన్యూ అధికారులు చొరవ చూపిఆ రెండు సర్వే నెంబర్లలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఉప్పు కృష్ణ,గడగొట్టి మధు యాదవ్ పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత భోజనం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 18 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ వంద పడగల ఆస్పత్రికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే నిరుపేద వారిని దృష్టిలో పెట్టుకొని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ప్రతిరోజు ఉచిత భోజనం కార్యక్రమం చేపట్టడం జరిగింది పేషెంట్లు మరి వారి బంధువులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుండి వచ్చినవారిమని మమ్మల్ని దృష్టిలో పెట్టుకొని జయశంకర్ ఫౌండేషన్ వాళ్ళు మాకు తాగడానికి నీరు తినడానికి తిండి ప్రతిరోజు ఉచితంగా లభిస్తున్నాయని జయశంకర్ ఫౌండేషన్ వారికి రుణపడి ఉంటామని వారు తెలియజేశారు

# ముువ్వా చైర్మన్‌గా ఎన్నిక పట్ల మండలంలో సంబరాలు...

**పెనుబల్లి మార్చ్ 18 (నినాదం న్యూస్):** మువ్వ విజయ్ బాబుకు చైర్మన్ పదవి రావడంతో మండలంలో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ...సంబరాలు నిర్వహించారు. పెనుబల్లి మండల పరిధిలోని కొంద్రుపాడు గ్రామంలో మువ్వ విజయ్ బాబు అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు కలసి స్టేట్ విద్యా వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా మువ్వా ఎన్నికకు సంతోషం వ్యక్తం చేస్తూ.. గ్రామస్తులు బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ.. సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన మువ్వా విజయ్ బాబు సేవలను గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవంగా స్టేట్ విద్యా వనరుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా మువ్వా విజయబాబు ని నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ



అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఊటుకూరు నరసింహారావు, రాజబోయిన కోటేశ్వరరావు, మువ్వ, మట్టా అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు..

**కోదాడ,మార్చి 18 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.సోమవారం మొదటి పరీక్ష కావడంతో ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారు.పదో తరగతి పరీక్షలకు సంబందించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి సలీం షరీఫ్ మీడియాకు తెలిపారు.విద్యార్థులకు అవసరమైన మంచినీళ్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. మొదట రోజు 89 విద్యార్థులకు గాను అందరూ పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను స్థానిక ఎమ్మార్వో రవికుమార్ ఎంపీడీవో నాగేశ్వరరావు పరిశీలించారు.



# ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలి

- సిఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్

**కేసముద్రం, మార్చి 18 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ ప్రజలను కోరారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎక్కడ కూడా సమస్యలు సృష్టించకూడదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటించాలని, వ్యక్తిగత దూషణలు, ప్రతిష్టకు ఇబ్బంది కలిగే విధంగా విమర్శలు చేయకూడదని చెప్పారు. పోలింగ్ సందర్భంగా ఇలాంటి సమస్యలు లేకుండా అవసరమైన పోలీసు



బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

# జాతరను తలపించిన జంగా ఫార్మ్ హౌస్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర కో ఆపరాటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన శుభ సందర్బంగా జంగా రాఘవరెడ్డి కి సోమవారం వారి ఫార్మ్ హౌస్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పుష్పగుచ్చాలతో, పూల హారతులతో, శాలువాలుతో తరలి వచ్చి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, పీ ఏ సీ యస్ మాజీ చైర్మన్లు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# అనవసర లోన్ యాప్‌లను డౌన్లోడ్ చేసుకోకూడదు

- సైబర్ క్రైమ్, లోన్ యాప్ మోసగాళ్ల నుండి భాదితునికి విముక్తి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 18 (నినాదం న్యూస్):** అనవసర లోన్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోని సైబర్ క్రైమ్, లోన్ యాప్ మోసగాళ్ల బారిన పడకూడదని ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు.సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సంగారెడ్డి పట్టణ నివాసి అయిన సద్దాం అహ్మద్ కు ఒక గుర్తు తెలియని ఫోన్ నెంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చి, మీకు రూ: 50,000/- ఫ్రీ అప్రూవల్ లోన్ వచ్చిందని, అందుకు లోన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లతో పాటు ఒక సెల్ఫీ పెట్టమని చెప్పగా సద్దాం పై వివరాలు పంపగా సైబర్ మోసగాళ్ళు సద్దాం ఫోన్ లోని కాంటాక్ట్స్, ఫొటోలు తీసుకొని, మార్ఫింగ్ చేసి, అశ్లీల ఫోటోలు అతని కాంటాక్ట్ లో ఉన్న అందరు వ్యక్తులకు పంపుతామని బెదిరించగా పోలీసులను ఆశ్రయించడం జరిగింది. త్వరితగతిన స్పందించిన సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ యన్. భాస్కర్, సిబ్బంది లోన్ యాప్ యాక్సిస్ తొలగించి, సైబర్ మోసగాళ్ళ బెదిరింపులు, వేధింపుల నుండి విముక్తి కల్పించి సద్దాం కు బాసటగా నిలిచారు. అందుకు భాదితుడు సోషల్ మీడియా వేధికాగా సంగారెడ్డి జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎవ్వరూ కూడా అనవసర లోన్ యాప్ లను డౌన్లోడ్ చేసి వారికి యాక్సిస్ ఇవ్వవరాదని సూచించారు. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగిన నేటి సమాజంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని అన్నారు. సైబర్ నేరగాళ్ల నుండి విముక్తి పొందాలంటే అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# కఠినమైన ఆంక్షలతో మొదలైన టెన్త్ పరీక్షలు

- ప్రశ్నాపత్రంపై హాల్ టికెట్ నెంబర్ తప్పనిసరి



**పెనుబల్లి మార్చి 18( నినాదం న్యూస్):** పెనుబల్లి మండలంలో టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసి మొదలు పెట్టారు . పదోతరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఉదయం 9:30కు పరీక్ష ప్రారంభమై మధ్యాహ్నం 12-30 గంటల వరకు నిర్వహించారు. ముందుగానే పరీక్షల నిర్వహణకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మాస్ కాపీలకు పాల్పడకుండా అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులకు ప్రశ్నాపత్రం ఇవ్వగానే హాల్ టికెట్ నెంబర్ రాయాల్సి ఉంటుందనీ, పరీక్ష ముగిసే వరకు పరీక్షా కేంద్రాలను విడిచి విద్యార్థులు, సిబ్బంది బయటకు వెళ్లరాదని ఆదేశించారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో ప్యాడ్,పెన్, పెన్సిల్, స్కేల్ షార్ప్నర్, ఎరేజర్, జామెంట్రీ పరికరాలను అనుమతించారు. షూ, సెల్ఫోన్ తో సహా ఇతర ఎలక్ట్రికల్ ఉపకరణాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధించారు. పెనుబల్లి మండలంలో వి యం బంజర్ జిల్లా ఉన్నత పాఠశాలలో రెండు సెంటర్లను, టేకులపల్లి గురుకుల పాఠశాల ఒక సెంటర్, కుప్పెనగుంట్ల ప్రభుత్వ పాఠశాలలో ఒక సెంటర్ ను పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు టెన్త్ పరీక్షలలో తెలుగు పరీక్షకు మండలంలో 743 మందికి గాను 742 మంది విద్యార్థులు పరీక్షలకు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండలం మొత్తం మీద ఒక్క విద్యార్దే పరీక్షలకు గైర్హాజరయ్యాడని అధికారులు తెలిపారు. పరీక్ష ఉదయం 9-00 గం సమయంలోగా హాజరు అవ్వాలని, ఆలస్యమైనా విద్యార్థులను అనుమతి నిరాకరించ బడుతుందని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోనికి విద్యార్థులను అనుమతించారు.

# ప్రజల గొంతుక మల్లు స్వరాజ్యం

- ములకలపల్లి రాములు
- మార్చి 19న ద్వితీయ వర్ధంతి



తెలంగాణలోని హైద్రాబాద్ సంస్థానంలో ఫ్యూడల్ వ్యవస్థ మీద,జాగీర్దార్ మీద,రజాకార్ల రాక్షసత్వం మీద,ఆ తర్వాత భారత సైన్యం మీద, తెలంగాణలోని అసంఖ్యాకమైన స్త్రీలు – పురుషులు చేసిన తిరుగుబాటు చారిత్రాత్మకం. అదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,నిజాం సంస్థానంలో కనీస పౌర హక్కులు లేవు,విద్యా,వైద్య అవకాశాలు శూన్యం,ప్రజలకు ప్రాణ రక్షణ లేదు, రైతుల మీద మోయలేని పన్నుల భారం,సౌకర్యాలు శూన్యం,మధ్య యుగాలనాటి ఫ్యూడల్ అణిచివేత విధానం, లేవీ ధాన్యం వసూళ్ళు సాంఘిక,ఆర్థిక దోపిడి,ఈ ఫ్యూడల్ రాచరిక రాజ్యంలో నైజాం.నవాబు పరిపాలనలో ఎన్ని దురాఘతాలు ఎన్నోన్నో దుర్మార్గాలు స్వేచ్ఛా వాయువు లేని చీకటి రాజ్యం,కుల అణిచివేత,వెట్టిచాకిరీ,బానిస యుగాల నాటి దుర్మార్గమైనటు వంటి దోపిడీ పాలన కొనసాగు తున్నటువంటి రోజులవి.చిరుప్రాయంలో బంధూకు చేతబట్టి భూస్వాములను నైజాం రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత విప్లవ ధృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం.ఆమె (ఉమ్మడి నల్లగొండ జిల్లా) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో

ఓ భూస్వామ్య కుటుంబంలో 1931లో భీంరెడ్డి రాంరెడ్డి చుక్కమ్మలకు జన్మించారు. లి"పువ్వు పుట్టగానే పరిమళించు"లి అన్నట్లు లిఆమె చిన్ననాడే పోరాట పంథాను ఎంచుకున్నారు.11 సం?రాల వయస్సులో ఆమె తండ్రి చనిపోయాడు.అక్క శశికళ కూడా పోరాటంలో 3 సం?రాలు జైలు జీవితం గడిపారు.స్వరాజ్యం గారి తల్లి చుక్కమ్మ గొప్ప సామ్యవాది.తన కుటుంబం అంతా నేటికి విప్లవ రాజకీయాలతో పెనవేసుకొని ఉన్నది.నాడు చెక్క పలకలపై ఇసుకలో ఓనమాలు దిద్దుకొని క్రమంగా 5వ తరగతి వరకు విద్యను అభ్యసించారు. చిన్నతనంలో కమ్యూనిష్టు భావాలు అలవర్చుకొని దోపిడీకి వ్యతిరేకంగా,తన సొంత గ్రామంలో గ్రామ పటేళ్ళను,పెత్తందార్లను ఎదిరించి పాలేర్ల సంఘం పెట్టి కూలిరేట్ల ఉద్యమంతో ప్రారంభమైన ఆమె విప్లవ జీవితం 8 దశాబ్దాల పాటు ఏనాడు వెనుదిరగలేదు. విప్లవమే జీవితంగా భావించి ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఆమె పోరాటాలకు తట్టుకోలేక సొంత ఇంటిని ధ్వంసం చేసినా, స్వరాజ్యంను పట్టుకుంటే నాటి ప్రభుత్వం బహుమతులు కూడా ప్రకటించినా మొక్కవోని ధైర్యంతో తన అన్న భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి (బి.యన్.) అడుగు జాడల్లో పోరాటాల్లోకి వచ్చిన స్వరాజ్యం ఏనాడు మడమ తిప్పలేదు.పోరాటమే ఆయుధంగా గెరిల్లా దళాల్లో చేరి దొరల దుర్మార్గాలను ఎదుర్కొంటూ నైజాం రజాకార్ల పోలీసులకు ముచ్చెమటలు పట్టించిన వీరవనిత మల్లు స్వరాజ్యం,విప్లవోద్యమంలో తనదైన ముద్ర వేసుకొని అలుపెరగని పోరాట యోధురాలుగా "ఆమె మాటే తుపాకి తూటాల"లి తనదైన పాత్ర పోషించిన ఆమె పోరాటం చిరస్మరణీయం.ఆ పోరాట ఘట్టాలు నాటికి,నేటికి ఎప్పటికి ప్రజల మదిలో స్ఫురిస్తూనే ఉంటాయి.

తెలంగాణలో భూమికోసం, భుక్తికోసం,వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె ముఖ్య భూమిక పోషించారు.తెలంగాణలో వెట్టిచాకిరి రద్దు చేయాలని,దున్నేవానికి భూమి కావాలని,నైజాం నవాబు గద్దె దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర సాయుధ పోరాటం,ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ దగిన పోరాటం.ఆ సాయుధ పోరాట ఫలితంగా

తెలంగాణలో 3వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి.4 వేల మంది వీరమరణం పొందారు.10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయబడింది.భూస్వాముల భూములు,గఢీలు ప్రజల స్వాధీనమైనవి.వెట్టిచాకిరీ రద్దయింది.వడ్డీ వ్యాపారం అక్రమ భేదాఖళ్ళు నిలిపి వేయబడ్డాయి.వ్యవసాయ కూలిరేట్లు పెంచ బడ్డాయి.గ్రామాలను గ్రామ రైతు కమిటీలు వరిపాలించారు.నైజాం రజాకార్ల బారి నుండి ెం ై తా ం ంగా న్ని రక్షించుకొనేందుకు 10 వేల మంది గ్రామరక్షక దళాలు 2 వేల మంది గెరిల్లా సాయుధ దళాలు నిర్మించారు. ఫలితంగా సాగిన పోరాటంలో మధ్యయుగాల నాటి నైజాం నవాబు పాలన అంతమొందింది. కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన సాయుధ రైతాంగ పోరాటం అనేక విజయాలు సాధించింది.ఫలితంగా దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం వచ్చింది,కౌలుదారి చట్టం వచ్చింది,పౌర హక్కులు వచ్చాయి,ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చాయి.ఈ చారిత్రక పోరాటంలో స్వరాజ్యం గారి పాత్ర అద్వీతీయం అజరామం. ఎర్రజెండానే ఊపిరిగా, పోరాటమే ఆయుధంగా 1945, 1948 సంవత్సరాలలో సాగిన వీరోచిత రైతాంగ పోరాటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. నైజాం సర్కారును గడగడ లాడించిన ధీశాలి కా?మల్లు స్వరాజ్యం గారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో దళ కమాండర్ గా పనిచేసారు.గోదావరి అడవుల్లో 3 సం?రాల పాటు పనిచేసారు.ఆమె మొదట జోన్ కార్యకర్తగా ఆ తర్వాత ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా,గుండాల కేంద్రంలో కోయలను ఉత్తేజ పరిచి వారికి నాయకత్వం వహించి పోరాటాలలోకి దింపింది స్వరాజ్యం గారు. భూస్వామ్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ అణగారిన వర్గాల్లోకి,వ్యవసాయ కార్మికుల్లోకి చొచ్చుకొని పోయి వారిలో ఒకరిగా ప్రజలతో మమేకమయ్యే లక్షణం కలిగి ఉండేది.తదనంతరం మార్క్సిస్టు పార్టీ ఉద్యమంలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తు తుంగతుర్తి శాసన సభ్యురాలిగా,పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా,మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక పోరాటల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు ఆమె మాటే తుపాకీ తూటా

మల్లు స్వరాజ్యం వ్యక్తి కాదు ఆమె ఒక మహాశక్తి,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమానికి అండదండలు ఇచ్చి, కార్యకర్తలను అక్కున చేర్చుకొని కాపాడటంలో ఎనలేని కృషి చేసారు. మార్క్సిస్టు పార్టీ ఉద్యమంపై, కార్యకర్తలపై నాడు పాలకపార్టీ గుండాలు హత్యల పరంపర కొనసాగుతున్న రోజుల్లో మండే కొలిమిలా మార్క్సిస్టు ఉద్యమంపై దాడులు జరుగుతున్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చిన ఘనత కా?బి.యన్.,కా?స్వరాజ్యం గార్ల పాత్ర వెలకట్ట లేనిది. మిర్యాలగూడెం ప్రాంతంలో రాగిరెడ్డి వీరారెడ్డి,గాదె శ్రీనివాసరెడ్డి,పొనుగోడులో అందె నర్సయ్య,సుందరి బసవయ్య,మల్లారెడ్డిగూడెం కందుల గుర్వారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,యాతవాకిళ్ళలో పున్నంరాజు,మునగాలలో ముదిరెడ్డి ఆదిరెడ్డి, సూర్యాపేటలో ధనియాకుల గుర్వయ్య హత్యలతో పాటు సూర్యాపేట,తుంగతుర్తి, పుట్టపాక లాంటి అనేక గ్రామాల్లో,ఉద్యమ కేంద్రాల పైన దాడులు జరిగినప్పుడు ఆ కేంద్రాలకు అండనిచ్చి వారి కుటుంబాలకు మనోధైర్యాలను నింపటంలో ఆమె నిర్వహించిన పాత్ర అద్వీతీయం. పాలకపార్టీల అండతో పోలీసులు ఉద్యమ కేంద్రాలపై దాడులు చేసినప్పుడు,పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి,చిత్రహింసలకు గురిచేసినప్పుడల్లా ఆమె గళమెత్తితే పాలక వర్గాలకు, పోలీసులకు లాగు తడిచేది. స్వరాజ్యం గారు ఏ సభలో పాల్గొన్నా,ఆమె ప్రసంగం కోసం ప్రజలు గంటల తరబడి ఎదురు చూసేవారు,కేరింతలు కొట్టేవారు.

## జిల్లా అభివృద్ధిలో స్వరాజ్యం పాత్ర కీలకం

ఉమ్మడి నల్లగొండ జిల్లాను సమగ్రా అభివృద్ధి చేయాలని సాగు,త్రాగునీరు,ఫ్లోరైడ్ నివారణ కోసం నిరంతరం ఆమె గళాన్ని శాసనసభలో ప్రజాపోరాటాల్లో తన వాణిని వినిపించేది.1978లో, 1983లో రెండు పర్యాయాలు తుంగతుర్తి ఎం.ఎల్.ఏ.గా గెలిచి తుంగతుర్తితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆమెది.తుంగతుర్తి ప్రాంతానికి యస్.ఆర్.ఎస్.పి. సమరశీల పోరాటాల ద్వారా సాగు,త్రాగు నీటి కోసం నిరంతరం పోరాటం చేసి విజయం సాధించిన ఘనత కమ్యూనిస్టులదే.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాలతో పాటు,రోడ్లు,విద్య,వైద్యం సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి అభివృద్ధి ప్రధాతగా పేరు తెచ్చుకున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శ్రీశైల సొరంగ మార్గం నుండి ఏ.యం.ఆర్.పి.ప్రాజెక్టు ద్వారా హైద్రాబాద్ త్రాగునీరు, నల్లగొండ జిల్లాకు సాగు, త్రాగునీరు శాశ్వత పరిష్కారం సాధించిన ఘనత కమ్యూనిస్టులదే,జిల్లా అభివృద్ధిలోను,ప్రజా పోరాటాల్లోను మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి, బి.యన్.,స్వరాజ్యం గార్లు జిల్లా అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. ఆమె జీవితం అంతా పోరాటాల మయం,ఆమె త్యాగం వెలకట్ట లేనిది,ఆమె చరిత్ర విప్లవోద్యమాలకు పూలబాట,ఆమె పరిపూర్ణమైన విప్లవ జీవితం గడిపారు. భూస్వామ్య వర్గంలో పుట్టినా పీడిత వర్గాలకోసం తుదిశ్వాస వరకు పనిచేసారు.ప్రతినిత్యం పీడితుల కోసం గలమెత్తి నినదించేవారు.ఆమె గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు,ఆమె నిరాడంబరత నేటి తరానికి ఆదర్శం.ఎన్నో కుటుంబాలు ఆమె పేరును తమ పిల్లలకు నామకరణం చేసుకున్నారు.

ఆమె చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లిఖించబడ్డది.తెలంగాణలో ప్రజారాజ్య స్థాపనే ఆమె లక్ష్యం,ప్రజా పోరాటాలను నిర్మిద్దాం – మల్లు స్వరాజ్యం గారి ఆశయాలను సాధిద్దాం. ఇదే ఆమెకు మనమిచ్చే ఘనమైన నివాళి.తేదీ 19, మార్చి 2024 న ప్రజాఉద్యమాల కేంద్రమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట పట్టణ పరిధిలోని మల్లు స్వరాజ్యంగారి స్వగ్రామమైన రాయినిగూడెం గ్రామంలో ద్వితీయ వర్ధంతి సభ జరుగుతున్నది.ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజలు. పాల్గొనాలని విజ్ఞప్తి... మత తత్వ రాజకీయాలు ఓడిద్దాం ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం స్వరాజ్యం గారి ఆశయ సాధన కోసం మనందరం పునరంకిత మవుదాం, ఇవే స్వరాజ్యంగారికి విప్లవ జేజేలు.

ములకలపల్లి రాములు
కొక్కిరేణి, మునగాల (మండలం)
సెల్:9490098338.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**కేసముద్రం, మార్చ్ 18 (నినాదం న్యూస్):** ఈనెల 18 నుంచి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం లో మొత్తం 751 మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎం ఆర్ ఓ దామోదర్ తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తహసీల్దార్ పరీక్షా సమయాల్లో సంబంధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలిస్తారని తెలిపారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలు, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి వసతితో పాటు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలిస్తున్నారు. మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య బృందాలను ఏర్పాటు చేశారని, అలాగే అన్ని పరీక్షా కేంద్రాలకు అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో దామోదర్ ,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనతో పెరుగుతున్న చేరికలు





- **కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**
- **ప్రజా సేవే కాంగ్రెస్ ధ్యేయం: జువ్వాడి నరసింగరావు**

**మల్లాపూర్, మార్చి 18 (నినాదం న్యూస్):** కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు నాయకత్వం లో సోమవారం కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలం లోని కుస్తాపూర్ తాజా మాజీ సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపాల్ , మొగిలిపేట, సంగెం శ్రీరాంపూర్, రత్నాపూర్ తదితర గ్రామాల నుండి సుమారు 150 మంది ఇతర పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చాక అభివృద్ధి మొదలయిందని అన్నారు. ప్రజా పరిపాలన కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే రైతులకు మేలు జరగడం ప్రారంభమైందని అన్నారు. అందులో భాగంగానే పసుపు ధర పెరిగిందని రానున్న రోజుల్లో ప్రతి పంటకు మద్దతు ధరలు పెరుగుతాయని రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీ లు మరి పెళ్లిసత్తమ్మ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గున్నాల శ్రీనివాస్, మామిడి మంజుల, లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎల్లల జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జి గంగ రెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు , మాజీ మండల పరిషత్ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎట్టకేళ్లకు దోమల నివారణకు
## చర్యలు చేపట్టిన సిబ్బంది



**అల్వాల్, మార్చి18( నినాదం న్యూస్):** అల్వాల్ కొత్తచెరువులో కూకట్పల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు హిటాచి. జెసిబి ద్వారా కొత్తచెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్క తొలగించు పనులను చేపట్టడం జరుగు తుంది. అదేవిధంగా తీసినటువంటి గుర్రపు డెక్కని ఎప్పటికప్పుడు జెసిబి. టిప్పర్ల సహాయంతో లిఫ్టింగ్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. తదనుగుణంగా చెరువులో పనిచేసే కార్మికుల భద్రత దృష్ట్యా వారికి సేఫ్టీ లైఫ్ జాకెట్స్, చేతి గ్లౌజులు, గంబుట్స్, దంతెలను అందజేయడం జరిగింది. ప్రతి రోజు గుర్రపు డెక్కను తొలగించే పనులను అసిస్టెంట్ అసిస్టెంట్ ఎంటమలజిస్ట్ అనిల్ కుమార్, సూపర్వైజర్ రాజు పర్యవేక్షిస్తున్నారు.

## కబ్జాలకు గురి అవుతున్న చెరువులు



**అల్వాల్, మార్చి ( నినాదం న్యూస్):** అల్వాల్ లోని చెరువులో కబ్జాల గురి అవుతున్నది వెంటనే చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో వినతిపత్రం అందజేశారు.ఏబ్లాక్ అల్వాల్ సర్కిల్లో ఉన్న చెరువుల కబ్జాకు గురవుతున్నాయి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు యొక్క ఆదేశాల మేరకుసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చిట్టి బాబు ఆధ్వర్యంలో ఎమ్మార్వో విజయ్ కుమార్ కు వినతి పత్రము అందజేశారు. ఎమ్మార్వో స్పందిస్తూ చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నిమ్మ అశోక్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీడర్స్ యూత్ కాంగ్రెస్ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గేట్లు ఎత్తి వరదకాలువలోకి నీళ్లు విడుదల



**మల్యాల,మార్చి 18(నినాదం న్యూస్ )** యాసంగిలో రైతుల ఇబ్బందుల దృష్ట్యా అధికారులు సోమవారం వరదకాలువలోకి నీటిని వదిలారు. మండల పరిధిలోని వరదకాలువ పూర్తిగా అడుగంటిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. దాంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రాంపూర్ పంపు హౌస్ నుంచి నూకపల్లి గేట్ల వరకు స్టోరేజ్ ఉన్న నీటిని గేట్లు ఎత్తి వదిలినట్లు ఇరిగేషన్ ఏఈ తిరుపతి పేర్కొన్నారు. వరదకాలువలోకి నీళ్లు విడుదల చేయడంతో అటు రైతులు, మరోవైపు కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# జగిత్యాల జిల్లాలో వివాహిత హత్య



**- మల్యాల మండలం మ్యాడంపెల్లి శివారులో ఘటన**

**- గొంతు నులిమి హత్య చేసిన మాజీ భర్త**

**మల్యాల,మార్చి 18(నినాదం న్యూస్ ):** సిద్దిపేట కి చెందిన కరిపే అంజలి (22) అనే వివాహిత జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి శివారులో హత్యకు గురైంది.గొల్లపల్లి మండలం అగ్గిమల్లకి చెందిన అమె మాజీ భర్త కొల్లూరి నరేష్ (25) గొంతు నులిమి హత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి... అంజలికి నరేష్ కు నాలుగేళ్ల క్రితం పెళ్లి కాగా, రెండేళ్ల క్రితం విడిపోయారు. ఆదివారం అంజలి సిద్దిపేట నుంచి జగిత్యాల వచ్చి నరేష్ కి కాల్ చేసి కలుసుకుంది. సోమవారం మల్యాల మండలం మ్యాడంపల్లి శివారులోని రాఘవపట్నం దారి పక్కన చెట్ల పొదలో శవమై కన్పించింది. అయితే అంజలిని తానే హత్య చేసినట్లు ఒప్పుకొని నరేష్ గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోగా, అక్కడి నుంచి మల్యాల ఠాణాకు తీసుకొచ్చినట్లు సమాచారం. కాగా, ఘటన స్థల%శీ%కు చేరుకున్న సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం విచారణ చేపట్టి, మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలి
### కాలనీ వాసుల విన్నపం



**అల్వాల్ మార్చి18( నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్లోని శ్రీ సాయి సూర్య లోటస్పాండ్ రాయల్ ఇన్ క్లేవ్ కాలనీ వాసులు అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య కాలనీలో పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని కోరుతూ ప్రజావాణిలో డిసి శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అల్వాల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలనీలలో ఉన్న సమస్యలపై డిసి విన్నవించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని దోమల బెడద ఎక్కువగా ఉందని రోడ్లు లేక కాలినివాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. వెంటనే స్పందించిన డిసి శ్రీనివాస్ రెడ్డి సానిటరీ ఎంటమాలజీ అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెండు కాలనీలకు సంబంధించిన ప్రతినిధులు రమేష్ యాదవ్, సతీష్ శ్రీనివాస్ రావు, రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి,, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన భగత్‌సింగ్ వర్ధంతి సభలు

- **జరపండి యువతరానికి పిలుపునిస్తున్న (పివైఎల్) జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్**
- **బచ్చోడు లో పోస్టర్లు అవిష్కరన చేసిన (పివైఎల్) నాయకులు**




**పాలేరు మార్చి 18(నినాదం న్యూస్):** భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు తిరుమలాయపాలెం మండలం బచ్చొడులో పోస్టర్లు అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి శీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం చేశారని, ఉరితాడును ముద్దాడి అమరులయ్యారని భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో యువత యువజన పోరా టాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుందనీ. కేంద్ర, ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వక యువత పెడదారి పడుతున్నారు.గ్రామాలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని అంగడిలో సరుకులగా మద్యం ఏరులై పారుతోం దని దీని ద్వారా యువత కు నష్టం జరుగుతున్నదని యువతను చెడు వ్యసనాలకు మళ్ళించే వైన్స్ బెల్టు షాపులు ఉన్నాయని తక్షణమే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలని,యువతను కాపాడా లని, సమానత్వం, సమసమాజకోసం జరుగుతున్న పోరాటంలో యువ త కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దరమల్లా శంకర్, నందిపాటి ఉపేందర్, గొర్రెపాటి భగత్ సింగ్, సురేష్ పార్టీ వీరబాబు, శ్రీకాంత్, హుస్సేన్, నందిపాటి మహేష్, అశోక్,కిరణ్, రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు

100 రోజుల్లోనే మండల అభివృద్ధికి

# అరకోటి నిధులు..

**అభివృద్ధి ప్రదాతకు అభివందనాలు...**

**బుర్ర దేవేందర్ గౌడ్...**



**పరకాల మార్చి 18 (నినాదం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి వంద రోజులు కావస్తున్న నేపథ్యంలో పరకాల నియోజకవర్గం నడికుడ మండలానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా అరకోటి నిధులు మంజూరు చేసి ప్రజలకు అండగా నిలిచారని అభివృద్ధి ప్రదాతకు అభివందనాలు తెలియజేస్తున్నానని నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రజాపాలన కొనసాగించే ప్రభుత్వమని గ్రామాలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని వచ్చే వేసవిలో మంచినీటి కొరత ఉండదని ఆలోచనతో ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నడికుడ మండలంలోని అన్ని గ్రామాలకు మంచినీటి ఎద్దడి లేకుండా నిధులు మంజూరు చేసి అభివృద్ధి ప్రదాతగా నిలిచాడని వారు అన్నారు. గెలిచిన అతి తక్కువ సమయంలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. నడి కూడా మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని వారు అన్నారు. .

కాటారం మండల మహిళకి

# మహిళా సాధికారత అవార్డు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 19 (నినాదం న్యూస్)** కాటారం మండలం రేగులగూడ గ్రామానికి చెందిన పులి శారద సత్యనారాయణ దంపతుల కుమార్తె పులి రాధిక కు హైదరాబాదులో సేవ్ ద గర్ల్ చైల్డ్ మరియు ముందడుగు ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సాధికారత ఎంపవర్డ్ ఉమెన్ అవార్డు 2024 ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పి పట్నాయక్ , చంచల్గూడా సూపర్డెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ చేతుల మీదుగా అందుకుంది. బీద కుటుంబం నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఎన్నో కష్టాలు అనుభవించి ఈరోజు తెలంగాణ సాంస్కృతిక సారధిలో విధులు నిర్వహిస్తున్న రాధికను గతంలో తాను కరోనా సమయంలో చేసిన సేవలకు మరియు ఇటీవల ఆడపిల్ల చైతన్యం గురించి పాడిన పాట వల్ల ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు కార్యక్రమ నిర్వాహకులైన సేవ్ ది గర్ల్ చైల్డ్ మరియు ముందడుగు ఫౌండేషన్ సంస్థ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధికతో పాటు ప్రముఖ యూట్యూబ్ స్టార్, బిగ్బాస్ కంటెస్టెంట్ గంగవ్వ మరి ఇతర రంగాలలో సేవలందించిన ప్రముఖ మహిళలకు అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు అయినా చంచల్గూడా జైలు సూపర్డెంట్ శివకుమార్ గౌడ్ మరియు ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ మరియు ముందడుగు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ అవార్డును అందుకున్న రాధిక మాట్లాడుతూ ఈ అవార్డును స్వీకరించిన తర్వాత తనపై బాధ్యత పెరిగిందని ఆడపిల్లల చైతన్యం గురించి ఇంకా మంచి మంచి పాటలు పాడుతానని తెలియజేసింది. రాధికను ఆమె తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు అలాగే రేగులగూడెం గ్రామ ప్రజలు అభినందించారు.

# గ్రీన్ స్టార్ వెంచర్‌లో బాధితుల ధర్నా

- **అంబికా దర్బార్ బత్తి అధినేత అంబికా ప్రసాద్ గ్రీన్ స్టార్ వెంచర్ల 110 ప్లాట్లను కబ్జా చేశాడని గ్రీన్ స్టార్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరోపణ**



**చౌటుప్పల్ మార్చి 17( నినాదం న్యూస్)** చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలోని గత 20 సంవత్సరాల క్రితం 21, 22, 33 సర్వే నెంబర్లలోని ఏడుగురు సభ్యులు కలిసి మొత్తం 43 ఎకరాల భూమిని కనుగొని చేశారు.. వీటిలో ఆరు ఎకరాల భూమిలో వెంచర్ చేసిన 110 ప్లాట్లను వెంచర్ చేసిన ఏడుగురు సభ్యులలో ఒకరైన అంబికా ప్రసాద్ (అంబికా దర్బార్ బతి అధినేత) అనే వ్యక్తి తాము కనుగోలు చేసిన 110 ప్లాట్లను కబ్జా చేసి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, మొత్తం మేము 200 మంది బాధితులను ఉన్నామని, గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, ప్రజాదర్బార్లు కూడా మేము వెళ్లి మా సమస్యలను చెప్పడం జరిగిందని,, అంబికా ప్రసాద్ అనే వ్యక్తిపై ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తూ గ్రీన్ స్టార్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెంటు వేసుకొని ధర్నా కార్యక్రమం చేస్తున్నామని, దీనిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మా సమస్యలు పట్టించుకోని మాకు సహాయం చేయండి అంటూ కంటతడి పెడుతూ ఆవేదన చెందారు. భూకబ్జాదారుడు అంబికా దర్బార్ బత్తి అధినేత అంబికా ప్రసాద్ అనే వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని మొత్తం 110 ప్లాట్ల విలువ రెండు కోట్ల రూపాయలు వుంటుందని మా ప్లాట్లను మాకు ఇప్పించాలని కోరుతున్నామని తెలిపారు...

# కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకో...

- **మీ ఇంటికి కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం..**
- **కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకో...**
- **కృష్ణారెడ్డి అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం...**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ,మార్చి 18 (నినాదం న్యూస్):** శాంతినగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఇంటిని (ఆర్ ఓ డబ్లు) నిబంధనల ప్రకారం కూల్చుతుంటే... కావాలని కాంగ్రెస్ పార్టీ చేయిస్తుందని ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... 365 ఏ ఖమ్మం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గ్రామంలో సుమారు 75 మంది ఇండ్లు కూల్చివేసారని దానికి సంబంధించి నష్టపరిహారం కింద అప్పటి ప్రభుత్వం సంవత్సరం క్రితమే డబ్బులు కూడా చెల్లించిందన్నారు.కృష్ణారెడ్డి ఇల్లును ఆర్ఓడబ్ల్యు అధికారులు మార్కింగ్ పెట్టి సంవత్సరం గడిచిన కూల్చకుండా ఆపుకుంటూ వచ్చింది నీవు కాదా అన్నారు.మీ కుటుంబ సభ్యుల అనారోగ్యాన్ని అడ్డు చూపి వాయిదా వేసుకుంటూ వచ్చావని కుటుంబ సభ్యుల అనారోగ్యాన్ని అడ్డు చూపి వాయిదా వేసుకుంటూ వచ్చావని,మానవతా దృక్పథంతో అధికారులు సైతం నీకు చాలా గడువు ఇచ్చారన్నారు.అయినప్పటికీ సరైన సమయంలో ఇల్లు కూల్చకుండా నీవు సమయం వృధా చేసి,అధికారులు వారి గైడ్లెన్స్ ప్రకారం కూల్చడానికి ప్రయత్నిస్తే అది కాంగ్రెస్ పార్టీ నాయకులే కావాలని చేయిస్తున్నారని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో కూడా అనేక మార్లు మా పార్టీపై మళ్ళీ మళ్ళీ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నవని ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ లు గుర్రం వెంకటరెడ్డి,బాబు నాయక్,మండల నాయకులు డేగ కొండయ్య,శాంతినగర్ గ్రామస్తులు రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన

**కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**



**పరకాల మార్చి 18 (నినాదం న్యూస్) :** పరకాల పురపాలక సంఘం 5వ వార్డు పరది కాలనీ వాసులు పరకాల పురపాలక సంఘం కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పెద్ద ఎత్తున కమిషనర్ డౌన్ డౌన్ అంటూ కార్యాలయం ఎదుట బటాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కాలనీవా సులు మాట్లాడుతూ. పరకాల పురపాలక సంఘం ఐదో వార్డు పరిధిలో విద్యాలయ స్కూల్ యజమాన్యం మాగడాలు రోజురోజుకు ఎక్కువై పోతున్నాయి అని కాలనీవాసులు మండిపడుతు న్నారు. విద్యాలయ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి ఎలాంటి ఆధారాలు లేకున్నా రహదారి ఉన్న ఉందని కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. ఇబ్బందులను భరించలేకనే మున్సిపల్ కమిషనర్ నరసింహ కు ఫిర్యాదు చేయగా కమిషనర్ విద్యాలయ స్కూల్ మీ కాలనీ నుండి ఎలాంటి దారి లేదు స్కూలు యజమాన్యం ఇటు రాకుండా గోడ అడ్డం పెట్టుకోమని కమిషనర్ చెప్పగా వారి ఆదేశాల మేరకు గోడ పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఇప్పుడు పాఠశాల యజమాన్యంతో కుమ్మక్కైన కమిషనర్ పురపాలక సంఘం సిబ్బందిచే పెట్టమన్న గోడను అధికారులతో కూల్చి వేయించడం జరిగిందని విద్యాలయ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి కి ఎలాంటి ఆధారాలు లేకున్నా వారికి వత్తాసు పలుకుతూ మామూళ్ల మత్తులకు అలవాటు పడి మున్సిపల్ అధికారులు , విద్యాలయ స్కూల్ యాజమాన్యం కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా త్వరగా వెళ్లి సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు చరవాణి ద్వారా సమాచారం తెలియజేసిన ఎమ్మెల్యే ఆదేశాలు తుంగలో తొక్కి ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదు అని కమిషనర్ నిర్లక్ష్యపు వ్యవహారానికి కాలనీవాసులు బలవుతున్నారని వారు కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా పోషణ పక్షోత్సవాలు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్):**
ఈ నెల 9నుండి 23వరకు పోషణ పక్షోత్సవాలు కొనసాగుతాయని,అదేవిధంగా మూడు తీములుగా ప్రచారం చేయనున్నట్లు సిడిపిఓ ఉమాదేవి,సూపర్ వైజర్ ఎల్ జ్యోతి లు అన్నారు.సోమవారం 6వ పోషణ పక్షోత్సవాలలో బాగంగా బెల్లంపల్లి మండలంలోని అశోక్ నగర్1అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పోషణ బి,పడాయి బి,గిరిజన,సాంప్రదాయ,ప్రాంతీయ,స్థానిక ఆహార పద్ధతులు,పోషకాహారం,గర్భిణీ స్త్రీల



ఆరోగ్యం,శిశు చిన్నపిల్లల ఆహార ఆచరనలు వివరించినట్లు తెలిపారు.అదేవిధంగా సిబిఈ ఈవెంట్ క్రింద ప్రణవి అనే పాపకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లులకి పిల్లలకి పోషణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.అదేవిధంగా 3నుండి 6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు.గర్భిణీ స్త్రీ తన 9నెలల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం వివరించినట్లు తెలిపారు.తర్వాత చిరుధాన్యాల వాడకం,వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి తల్లులు,పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ సౌజన్య,జెండర్ సెన్సిడిజెర్ విజయ,పోషణాబియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ సుజాత,అంగన్వాడి టీచర్ లు స్వరూప,రాజేశ్వరి,పద్మావతి,విజయలక్ష్మి , కనకతార,భారతి,ఆయాలు,తల్లులు పిల్లలు, గర్భిణీలు,బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్యాల హరిహరాలయ ప్రతమ వార్షికోత్సవం..!!!

**-అభిషేకం, కళ్యాణం చూసి పులకించిన భక్తజనం**

**హెూమయాగాలతో పునీతమైన పొట్యాల గ్రామం**

**-ప్రథమ వార్షికోత్సవమున తీర్థప్రసాదాలు, మహా అన్నదానం**

**గోదావరిఖని మార్చి 18 (నినాదం న్యూస్):**
శివపార్వతుల "కళ్యాణ వైభవ శోభ" చూడతరమా అన్నట్లుగా కన్నుల పండుగగా కొనసాగినది పొట్యాల గ్రామ శ్రీ హరిహర ఆలయ హన్మత్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు. ఈ మేరకు సోమవారం ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం వేద పండితులు రాజేశ్వరరావు సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పుగోదావరి జిల్లా వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పీఠం గర్మిళ్ల వెంకటరమణ శాస్త్రి సిద్ధాంతి ఆధ్వర్యంలో వేద పండితులు పుడిపెద్ది సాయి శర్మ, సతీష్ శర్మ బ్రాహ్మణత్వంలో 11 మంది పూజారులు, అలాగే పొట్యాల గ్రామ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు చార్యులు, స్మర్తలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో లక్ష్మీ గణపతి, ఆంజనేయ స్వామి, రుద్ర, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాల హెూమం ఘనంగా నిర్వహించారు. శివుడికి పసుపు, కుంకుమ, పాలు, పుష్పాభిషేకాలు నిర్వహించారు. సుమారు 150 మందికి పైగా దాతల సహకారంతో సేకరించిన విరాళాలతో ఆలయాన్ని అందంగా తీర్చిదిద్ది ముస్తాబు చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు తెల్లవారుజామున స్నానాలు ఆచరించి ఆలయానికి పసుపు, కుంకుమ, పూలు, కొబ్బరి కాయలతో శివపార్వతుల కళ్యాణం, అభిషేకం, హెూమ యాగాలు తిలకించడానికి తరలివచ్చారు. పల్లెర్ల కోటయ్య కాంతమ్మ కుటుంబ సభ్యులు సహకారంతో 500 మంది భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. అభిషేకం కళ్యాణం చూసి భక్తజనం పులకించినారు. మైక్ సెట్లలో వేద పండితుల మంత్రోచ్చారణ మారు మ్రోగినది. హెూమయాగాలతో పొట్యాల గ్రామం పునీతమైనది. ఈ మహా పుణ్యక కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.పల్లెల చంద్రమౌళి వజ్రమ్మ, పల్లెల ప్రకాష్ ధనలక్ష్మి, పల్లెర్ల రవీందర్ పద్మ రాణి, పల్లెర్ల శ్రీనివాస్ రాజ్యలక్ష్మి, ఇరుకుల ప్రభాకర్ అన్నపూర్ణ, పడమటేటి సత్యనారాయణ భాగ్యలక్ష్మి, పల్లెర్ల వైకుంఠం శిరోమణి, పల్లెర్ల శ్రీనివాస్ శ్రీలత, చాగంటి భూమన్న నాగలక్ష్మి, గుండ రమేష్ రాజయలక్ష్మి,గుంత కొండాల్, తదితరులు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### చట్ట పరిధిలో వేగంగా

## బాధితులకు న్యాయం చేయండి!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి వివిధ రకాల సమస్యల పై పిర్యాదులు స్వీకరించారు.ఈసందర్భంగా ఎస్పి ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన పిర్యాదులు పై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని బరోసా కల్పించాలని కోరారు.అలాగే చట్ట వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కటినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని అధికారులకు సూచించారు.



### యాదవ సంఘం నాయకులను

## సన్మానించిన గోపు

**గోదావరిఖని మార్చి 18 (నినాదం న్యూస్):** అంతర్గా మండల్ మర్మూర్ గ్రామంలో మోర్ మర్మూర్ కొమురవెల్లి మల్లన్న జాతరను గత 64 సంవత్సరాల నుండి ఈ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఏ విధంగానైతే పూజలు నిర్వహిస్తారో అదే విధంగా ఇక్కడ నిర్వహిస్తారని పూజారులు మరియు ఆలయ చైర్మన్ చాలా విశిష్టమైన పూజలు ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని మురుమూర్ కొమురవెల్లి మల్లన్న కోరిన కోరికలను తీర్చే దైవమని పలు గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతోటి కొమురవెల్లి మల్లన్నకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు ఎక్కడ లేని విధంగా కళ్యాణాన్ని ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ గోపు ఐలయ్య యాదవ్ తెలిపారు. కళ్యాణ అనంతరం రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి లింగయ్య యాదవ్ లను ఆలయ ప్రాంగణంలో గోపు ఐలయ్య యాదవ్, సన్మానించారు. కిషోర్ యాదవ్, బోయిని మల్లేష్ యాదవ్, మేకల పోశం యాదవ్, గోపు కొమురయ్య,వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 23వరకు పోషణ పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్):**
ఈ నెల 23వరకు పోషణ పక్షోత్సవాలు ప్రతిరోజు స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో కొనసాగుతాయని 65 డీప్ ఏరియా అంగన్వాడి టీచర్ కొంక పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు తల్లులకు నీరు ఆదా చేయడం,తృణధాన్యాల వాడకం,మిల్లట్స్ గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా పలువురు తల్లులకు,పిల్లలకు పోషక పదార్థాలు విలువలు,వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. 3నుండి 6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీ తన 9నెలల గర్భస్థ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం చిరు ధాన్యాల వాడకం వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి, తల్లులు,పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆయా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి18 (నినాదం న్యూస్):**
మందమర్రి మండలం చిర్రకుంట గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం మందమర్రి పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా కేంద్రం ఎన్టీఆర్ నగర్ కు చెందిన వారణాసి లక్ష్మణ్ అనే వ్యక్తి తన గూడ్స్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా, తమకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం తనిఖీ చేయగా 3.5క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభించినట్లు తెలిపారు.ఈ మేరకు వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్లోబల్ రీసైక్లింగ్ దినోత్సవం

**సిర్పూర్, మార్చి 18(నినాదం న్యూస్):**
కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ మరియు సెంటర్ పర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో గ్లోబల్ రీసైక్లింగ్ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ సిఎస్ఆర్ ముఖ్య అధికారిణి రీనా బిల్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ వస్తువుల వలన పర్యావరణానికి ఎంతో విఘాతం కలుగుతుందని, మనం వాడిన ప్రతి వస్తువును రీసైక్లింగ్ చేయడం ద్వారా వాటిని పునర్వినియోగం చేయవచ్చని దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించవచ్చని వివరించారు. అనంతరం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ మేనేజర్ సుందరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజు, అధ్యాపకులు జనార్ధన్, రాజేశ్వర్, శారద ,కృష్ణవేణి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు లక్షల ఇరవై వేల వ్యయంతో నాగపడిగ బహుకరణ

**గోదావరిఖని మార్చి 18 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్టేల గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన హరిహరాలయ దేవాలయానికి నాగపడిగ బహుకరించిన కాసిపేట వాస్తవ్యులు ప్రశాంత్ సౌమ్య దంపతుల పిల్లలు కుటుంబ సభ్యులు మోటూరి అరుణ కుమారస్వామి, ఈ దైవ కార్యము చేయడానికి, తమ అమ్మమ్మ తాతయ్య పల్లెర్ల కోటయ్య కాంతమ్మ, మేనమామలను ఆదర్శంగా తీసుకొని ఈ దైవ కార్య చేయడానికి ముందుకు వచ్చానని వారు అన్నారు. ఇంత మంచి పుణ్యకార్యానికి ముందుకు వచ్చిన వీరి కుటుంబ సభ్యుల అందరి పైన ఆ దేవుని అనుగ్రహం ఉండాలని స్థానికులు అయ్యగార్లు అన్నారు. ఈ దైవ కార్యానికి పరోక్షంగా కంపెనీ ప్రెసిడెంట్ బాసర వాస్తవ్యులు హైదరాబాద్ లో సెటిల్ ఐ ఓ కంపెనీ నడుపుతూ, ఇక్కడ ఉన్న మహిళలకు ఇంటి నుండి పనిచేసే ఉపాధి కల్పిస్తున్న కంపెనీ ప్రెసిడెంట్ కూడా ఒక కారణమని అన్నారు. ఏది ఏమైనా హైదరాబాద్ లో స్థిరపడి దేవుని కోసం ఇంత మంచి పుణ్యకార్యం చేయడం పట్ల గ్రామ ప్రజలు స్థానికులు ప్రశాంత్ సౌమ్యల ను అభినందిస్తున్నారు..



# 6 నెలలుగా జీతాలు రాక అరిగోస

- పారిశుద్ధ్య కార్మికుల వెట్టి చాకిరి
- రోగాల బారిన పడుతున్న వైనం గత ఏడు నెలలుగా జీతాలు అందని దుస్థితి
- అప్పులు తెచ్చి కుటుంబాన్ని సాకుతున్న సిబ్బంది
- అనంతగిరి మండల వ్యాప్తంగా కార్మికుల ఆవేదన...
- అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలి



**కోదాడ ,మార్చి18 (నినాదంన్యూస్):** గ్రామపంచాయతీలో పారిశుధ్య సిబ్బంది 7 నెలలుగా వేతనాలు విడుదల కాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. గ్రామాల్లో వీధులు శుభ్ర పర్చడం, మురికి కాలువలు తీయడం మొదలుకొని వీధి దీపాలు వేయడం, నర్సరీలోమొక్కలు పెంచడం, క్రిమిటోరియం గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో వేయటం లాంటి పనులు నిర్వహిస్తుంటారు. . వీరిలో కారోబార్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, పంపు ఆపరేటర్లు, వాటర్ సప్లై కార్మికులు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు. వీరికి ప్రతినెల 1న జీతభత్యాలు చెల్లించాలి. ప్రభుత్వం కూడా మొన్నటివరకు ఈ విధానాన్ని అమలు చేసింది. వచ్చిన వేతనంతో కుటుంబ పోషణ, ఇతర అవసరాలు తీర్చుకునే వారు. అయితే కొన్ని నెలలుగా వేతనాలు సరిగా అందక పోవడంతో వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు. ప్రతి నెల వేతనం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి స్వచ్ఛ భారత్ పేరిట వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్న పాలకులు నిత్యం గ్రామపంచాయతీలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టే మల్టీపర్పస్ వర్కర్లకు కనీస వేతనాలు అందించడం లేదు... ప్రస్తుతం వారికి జీతాలు పెంచడం లేదు .నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా చేస్తూ అందరికీ ఆరోగ్యంగా ఉండేలా కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మాత్రం అనారోగ్యానికి గురవుతున్నారు. అయినా వారి గురించి పట్టించుకునే వారు కనిపించడం లేదు. వేతన సవరణలో భాగంగా ప్రభుత్వం ప్రస్తుతం వీరి నెల జీతం 9500 అందిస్తుంది. కానీ ప్రభుత్వం 50% వేతనాన్ని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ పెంచలేదు. అనంతగిరి మండల వ్యాప్తంగా 19 గ్రామ పంచాయతీలు ఉండగా 66 మంది మల్టీ పర్పస్ వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు వారందరికీ వేత సవరణలో భాగంగా 9500 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇవి కూడా రెండు మూడు నెలలకు ఒకసారి ఇస్తూ ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 30% పెంపును పారిశుద్ధ్య కార్మికులకు వర్తింపచేయలేదు ఆరోగ్య భద్రత లేదు...

**దుర్వాసన వస్తున్న......**

నిత్యం మురుగు కాలవలు దుర్వాసన వస్తున్న భరిస్తూ వాటిని శుభ్రం చేస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురవుతున్నారు. పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో అప్పులు చేసి ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవలసిన దుస్థితి నెలకొంది .తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం గ్రామ పంచాయతీ పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు వేడుకుం టున్నా రు. ప్రతి నెల వేతనాలు సక్రమంగా అందించడంతోపాటు 30% వేతనాలు పెంపు వర్తింపజేయాలని పిఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత కల్పించాలని మల్టీపర్పస్ వర్కర్స్ కోరుతున్నారు.

## జీతాలు రాక ఇబ్బంది పడుతున్నాం..



అరకోర వేతనాలతో ఇబ్బందులు పడుతున్నం... అన్ని శాఖల ఉద్యోగులు మాదిరిగానే మల్టీపర్పస్ వర్కులకు తక్షణమే 30% పెంచాలి. నెలకు అందిస్తున్న 9500 వేతనం 7 నెలల నుంచి రావడం లేదు. దీంతో మండలంలో కార్మికులు గ్రామాలలో అప్పులు తీసుకొని వచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్య పనులు చేయడంతో తరచుగా అనారోగ్యానికి గురవుతున్నాం. వేతనాలు ప్రతి నెల సక్రమంగా అందించేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ఈఎస్ఐ, పిఎఫ్, భీమ సౌకర్యాలు కల్పించాలి.

దేగ హనుమంతరావు, అనంతగిరి పం చాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు

## జీతాలు పెంచాలి...



గ్రామపంచాయతీ కార్మికులలో 90 శాతం మంది బడుగు బలహీన వర్గాల వారే... 9,500 ఇచ్చి ఎన్నో పనులు చేయిస్తున్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 22,750 జీతం ఇస్తుండ్రు... జిపి కార్మికులకు సైతం కనీసం 15, 600 అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం... తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలను గ్రామపం చాయతీ సిబ్బందికి చెల్లించాలి.

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సోమపంగు రాధాకృష్ణ**

# మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

**-పదవులతో పార్టీ సేవకులకు న్యాయం**

**-డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య**



**కోదాడ, మార్చి 18(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి తొలి నుంచి సేవలందించే వారిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతిలు వారికి న్యాయం చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పార.సీతయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్. జబ్బర్ ను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారి నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.బాల్ రెడ్డి పాలూరి, సత్యనారాయణ, సైదా నాయక్, వెంకట్రావు, యాకుబ్, చింతలపాటి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంక్షేమ హాస్టల్ లో దారుణం

**-వేడి నీళ్లు పడి విద్యార్థినీలకు గాయాలు**

**-ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**-పట్టించుకోని నిర్వాహకులు**




**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో గత నాలుగు రోజుల క్రితం వేడి నీళ్ళు మీదపడి ప్రధాన కుక్ తో పాటు ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా సోమగూడెం గ్రామానికి చెందిన శరణ్య అనే బాలిక పాఠశాలలో 9వ, తరగతి చదువుతోంది. గత నాలుగు రోజుల క్రితం హాస్టల్ లో వంట చేస్తున్న క్రమంలో శరణ్యతో పాటు జమ్మికుంట మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన సిరి చందన అనే విద్యార్థిని రెండు కాళ్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. విద్యార్థులతో పనులు చేయిస్తున్న క్రమంలోనే ప్రమాదం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సదరు బాలికలకు వంట చేసే సమయంలో వేడి నీళ్ల మీద పడి గాయాలు కావడంతో స్థానికంగా ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం వారి తల్లి,దండ్రులను పాఠశాలకు పిలిపించి ఇళ్లలోకి పంపించినట్టు సమాచారం నెలకొంది. శరణ్య మంచిర్యాల జిల్లా కేంద్రంలో చికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే ఆర్ఎంపీ వైద్యుని చేత చికిత్స చేయించుకుంటున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య ఖర్చులకోసం రూ.2వేలు ఇచ్చారని, మిగతా వైద్యానికి డబ్బుల కోసం ఫోన్ చేస్తే పాఠశాల నిర్వాహకులు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని శరణ్య కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఈ విషయంపై ఇన్చార్జి ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా స్టాక్ రావడంతో దించుకొని చేతులు శుభ్రం చేసుకొని వెళ్తున్న క్రమంలో వేడి నీళ్లలో బియ్యం పోస్తున్న సమయం లో వేడి నీళ్ళు మీద పడి గాయాలైనట్లు చెప్పారు. శరణ్య, సిరి చందన ఇద్దరు విద్యార్థులు మెస్ లీడర్లుగా వ్యవహరిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

**టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్**

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్యాటరింగ్ కాంట్రాక్టర్ వర్కర్లను ఏర్పాటు చేయక, విద్యార్థులచే వంట పనులు చేస్తున్న క్రమంలోనే ప్రమాదం జరిగింది. నిబంధనల మేరకు 8మంది వర్కర్లతో చేయించాల్సిన పనిని,4 మంది వర్కర్లతో చేయిస్తున్నారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

# వెలమ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**● ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన వెలమ సంక్షేమ సంఘం సభ్యులు**



**జగిత్యాల, మార్చి 18(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో వెలమ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన అత్యంత పేద, నిరుపేదల అభివృద్ధి కొరకు రాష్ట్రం లో ప్రత్యేక "వెలమ కార్పోరేషన్" ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యాచమనేని వెంకటేశ్వర్రావు,ప్రదనా కార్యదర్శి వేణు గోపాల్ రావు, కోషాధికారి దామోదర్ రావు,కార్యవర్గ సభ్యులు శ్రావణ్ రావు,కోటేశ్వర రావు,గోపాడి సురేందర్ రావు,మెన్నేని సురేందర్ రావు,కిరణ్ రావు, బేజ్జంకి అజిత్ రావు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుల బైండోవర్

**కరీంనగర్, మార్చి 18(నినాదం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి, మల్లాపూర్, పొలంపల్లి గ్రామలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులను సోమవారం ఎక్సైజ్ శాఖ సీఐ సింగిడి బాబా స్థానిక డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్ ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా బెల్ట్ షాప్ నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన వారికి రెండు లక్షల జరిమాన కూడా విధించబడుతుందని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.




# మానవత్వం చాటుకున్న మట్టేవాడ సీఐ

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 29వ డివిజన్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పదో తరగతి పరీక్ష లు రాసేందుకు సోమవారం ఉదయం బ్యాంకు కాలనీ లోని ఎస్ ఆర్ ప్రాథమిక పాఠశాలలో పరీక్షా కేంద్రానికి వచ్చిన సిలువేరు హనీ తండ్రి చిన్న రామన్నపేట చెందిన విద్యార్థిని తాను చేరుకున్న పరీక్షా కేంద్రం సరైనది కాక ఆందోళన చెందుతుండడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న మట్టేవాడ పోలీసులు ఆ విద్యార్థి యొక్క హాల్ టికెట్ ను పరిశీలించి పరీక్ష సమయానికి 5 నిమిషాలు మాత్రమే ఉండి సమయం మించిపోతుండడంతో వెంటనే స్పందించిన మట్టేవాడ పోలీస్ స్టేషన్ సీఐ గోపి స్వయంగా తన పోలీస్ వాహనంలోనే తీసుకువెళ్లి విద్యార్థి రాయవలసిన పాఠక్ మహల్ లోని ఎస్ ఆర్ ప్రాథమిక పాఠశాల పరీక్షా కేంద్రానికి చేర్చారు.దీంతో ఆ విద్యార్థికి ఊపిరి పీల్చుకున్నట్లుందని, విద్యార్థి చివరి నిమిషంలో బావోగ్వేదము తో ఉండటం తో ధైర్యం చెప్పి అల్ ది బెస్ట్ చెప్పి మరి పరీక్ష కేంద్రంలో కి పంపినారు. సీఐ సకాలంలో స్పందించి తాను చేసిన సర్వీస్‌కి తల్లిదండ్రులు, ప్రజలు, పాఠశాల సిబ్బంది, హర్షం వ్యక్తం చేసినారు.



## వైభవంగా సాగుతున్న ప్రతిష్ట మహెూత్సవాలు...

**కోదాడ,మార్చి 18 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ట మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడవరోజు సోమవారం యాగశాల వద్ద ఏర్పాటుచేసిన 18 హెూమగుండాల వద్ద దంపతులు యాగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ప్రతిష్టా నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



## శ్రీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**చౌటుప్పల్ మార్చి 18 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ దేవాలయం లో సోమవారం బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు సుర్కంటీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మొదటగా గణపతి పూజ,పున్యవాచనం స్వామివారికి విశేష పంచ మంత్ర అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి సహస్ర పుష్పార్చన ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, దేవాలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్ బాబు, నాగిళ్ల రామచంద్రం, సుర్కంటి కనకారెడ్డి ,ఆకుల శ్రీకాంత్,చెవ గోని వెంకటేశం, ఉష్కాగుల రమేష్, కొరగోని లింగస్వామి, తొర్పునూరి శ్రీనివాస్, బడుగు మాణిక్యం, కానుగు శేఖర్, ముత్యాల మోహన్ రెడ్డి ,ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## ఇనుగాల వెంకట్రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్)**
కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన ఇనుగాల వెంకట్రామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, రుద్వేగ్, తదితరులు పాల్గొన్నారు.

## టిటియు మండల ప్రధాన కార్యదర్శిగా తోట వేణుగోపాల్



**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్)**
తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి టి యు) జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంటకు చెందిన తోట వేణుగోపాల్ ను నియమిస్తూ ఆ సంఘ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పోలంపల్లి ఆదర్శ న్ రెడ్డి , గంప చంద్రశేఖర్ లు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మడిపల్లి లో యస్ జీ టి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తోట వేణుగోపాల్ గత కొన్ని సంవత్సరాలుగా సంఘానికి చేస్తున్న సేవలని గుర్తించి ఈ పదముని ఇవ్వడం జరిగిందన్నారు. వేణుగోపాల్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## దాతృత్వం చాటుకున్న ఎస్ ఆర్ కె అధినేత బండారి మారుతి

**● పేదింటి ఆడబిడ్డకు పుస్తే మట్టెలు బహుకరణ**

**జమ్మికుంట, మార్చి 18 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన కీ.శే. ఎగోలపు సురేష్ కుమార్తె అపర్ణ గౌడ్ వివాహానికి ఎస్ ఆర్ కె డైరీ అధినేత బండారి మారుతి పుస్తే మట్టెలను పంపగా ఎస్ ఆర్ కె డైరీ తరపున ఆకుల రమేష్ ,ఎర్రం శెట్టి కృష్ణారావు కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సహాయానికి గ్రామస్తులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తే మట్టెలను పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు బండారి మారుతికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్ ఆర్ కె నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎస్ ఆర్ కె అధినేత బండారి మారుతి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు..





## చలివేంద్రం ఏర్పాటు

**కోదాడ,మార్చి 18 (నినాదం న్యూస్):** ఆరోగ్యకరమైన ఆయుర్వేద మూలిక వట్టివేళ్లతో మంచినీటిని అందజేయడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ రాము,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారంగుల అంజన్ గౌడ్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, కోశాధికారి గుడిగుంట్ల అఖిల్, వో రుగంటి నిఖిల్, సుజిత్, ప్రశాంత్ ,భరత్ రెడ్డి, వశిష్ట వైశ్య సంఘ నాయకులు గరిన శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ ,వంగవీటి శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీ నరసయ్య, బండారు శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ బాదే రాము తదితరులు పాల్గొన్నారు

## విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 18 నినాదం న్యూస్ :** మహాదేపూర్ మండలం అన్నారం గ్రామంలోని మంచినీళ్ల రాజయ్యకు చెందిన దుక్కిటేద్దు చేనులో మేతకు వెళ్ళొస్తున్న క్రమంలో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో కురిసిన తేలికపాటి జల్లులకు ట్రాన్స్ఫార్మర్ వైర్లు తగిలి దుక్కిటేద్దు మృతి చెందింది మృతి చెందిన దుక్కిటేద్దు విలువ సుమారు 40000 ఉంటుందని రైతు మంచినీళ్ల రాజయ్య వాపోయారు రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబీకులు గ్రామస్తులు కోరారు.

## ఏమర్జెన్సీ టెక్నీషియన్‌కి ఉత్తమ పురస్కారాలు



**కేసముద్రం మార్చి 18 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడ జిల్లాలో పని చేస్తున్నటువంటి ఈ ఎం టీ లకు రెండు రోజుల అవగాహనా సదస్సు ను కొత్తగూడ లో ఉన్న రైతు వేదిక లో ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్స్ నిర్వహించారు.క్షత గాత్రులు 108 కి కాల్ చేస్తే వారికి ఏవిధంగా ట్రీట్మెంట్ అందించాలి, హార్ట్ఏటాక్ వారికి సి పి ఆర్ ఏ విధంగా అందించాలి ప్రాక్టీకల్స్ ద్వారా వివరంగా చెప్పడం జరిగింది. బెస్ట్ ఈ ఎం టి గా ఎన్నికైన ఈ ఎం టి అజ్మీర వీరన్న కి ఉత్తమ సేవలు చేసినందుకు గాను సర్టిఫికెట్ ప్రధానం చేసారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ మేనేజర్ భూమా నాగేందర్, ఈ ఎం ఈ మహేష్ మరియు వివిధ జిల్లాల ఈ ఎం టి లు పాల్గొన్నారు.

# షరతులు వర్తిస్తాయి సినిమా దర్శకుడికి ప్రశంసల వెల్లువ

**జమ్మికుంట,మార్చి 19 (నినాదం న్యూస్)**
ఈ శుక్రవారం విడుదల అయిన షరతులు వర్తిస్తాయి సినిమా మంచి విజయం సొంతం చేసుకొని, విజయవంతంగా ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ చిత్ర దర్శకుని పదవ తరుగతి మిత్రులు హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రుల్లో ఒకరైనా జక్కే శ్రీనివాస్ మాట్లాడుతూ, మా తో పాటు చదివి ఒక్క మంచి దర్శకుడిగా మంచి సినిమా తీసిన మిత్రుడు ఇంత మంచి విజయం అందుకోవడం తమాకు సంతోషంగా ఉంది. అక్షర కుమార్ మా స్నేహితుడు అయినందుకు చాలా గర్వపడుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో సందీప్ రఘు సుభాష్ రాజు వంశీ రమేష్ శ్రీధర్ మిత్రులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 19 నినాదం న్యూస్**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులు ముడుసు నరసింహ సోదరి మృతి

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 14వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు ముడుసు నరసింహ సోదరి మేతమల్ల తిరుపతమ్మ (45) సోమవారం ఎంజీఎం ఆసుపత్రి లో మృతి చెందారు.ఇటీవల ఆరోగ్యానికి గురైన తిరుపతమ్మ గత కొన్ని రోజులుగా ఎంజీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మరణించారు. కీర్తిశేషులు తిరుపతమ్మ అంత్యక్రియలు మంగళవారం వారి స్వగ్రామమైన మద్దిపురం గ్రామం లో మండలం మరిపెడ బంగ్లా, జిల్లా మహబూబాబాద్ లో జరుగుతాయని ముడుసు నరసింహ తెలిపారు. కీర్తిశేషులు తిరుపతమ్మకు భర్త, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 19 నినాదం న్యూస్**
మల్హర్ రావు మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గాజుల శంకరయ్య ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ, అదే గ్రామంలో మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడితో పత్తి పంట సాగు చేశారు. కానీ వర్షాభావం వాతావరణ పరిస్థితులతో సరైన పంట రాక లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది.దీనితో మనస్థాపానికి గురైన గాజుల శంకరయ్య ఈనెల 15వ తేదీన నాగులమ్మ దేవాలయం సమీపంలో కలుపు నివారణ( గడ్డి మందు) తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యం కోసం భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇట్టి విషయంపై మృతుని కుమారుడు గాజుల కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.

